సాగకుండానే ఆగిందా..?

లక్ష్మీపురం హైలెవల్ వంతెన నిర్మాణంపై అంతర్మథనం

- నాలుగేళ్లుగా పిల్లర్ల దశకే పరిమితం
- నాబార్డు స్కీం ముగియడంతో నిధుల మంజూరులో అలసత్వం
- ఆలయ పనులకు అడ్డుగా ఉందని నిలిపివేశారని ప్రచారం


పిల్లర్ల దశలో ఉన్న హైలెవల్ వంతెన నిర్మాణం

వైరారూరల్: అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉంది డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో హైలెవల్ వంతెన పరిస్థితి. పదేళ్ల క్రితం స్నానాల లక్ష్మీపురం –కేజీ సిరిపురం గ్రామాల మధ్య హైలెవల్ వంతెన మంజూరు కావడంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాబార్డ్ స్కీమ్ కింద నిధులు మంజూరు చేసింది. దీంతో నాలుగేళ్ల వరకు కాంట్రాక్టర్లు ముందుకు రాక పోవడం, అధికారులు పనులు ప్రారంభించడం నాబార్డ్ స్కీంలో నిధులు అయిపోవడం, సొంత ఖర్చులతో పనులు చేయలేక కాంట్రాక్టర్ చేతులెత్తేయడంతో నిర్మాణం పిల్లర్ల దశలోనే ఆగిపోయింది.

సంతోషించే లోపే..

స్నానాల లక్ష్మీపురం- కనకగిరి సిరిపురం గ్రామాల మధ్యలో వైరా నదిపై ఉన్న లో లెవల్ వంతెన వరదలకు మునిగి ఇరు గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తున్న ప్రజలు ఇక్కట్లకు గురయ్యేవారు. దీంతో ఆర్అండ్‌బీ శాఖ అధికారులు హై లెవల్ వంతెన నిర్మాణానికి పదేళ్ల క్రితం ప్రతిపాదనలు చేశారు. దీంతో ప్రభుత్వం వంతెనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి నా బార్డ్ కింద రూ. 7 కోట్లు నిధులు మంజూరు చేయడంతో అప్పటి అర్అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 2016 జూలై 12న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించిందని ప్రజలు సంతోషించేలోపే సంబంధిత శాఖ అధికారులు అప్పటి కాంట్రాక్టర్‌ను ఉపసంహరించుకోవడంతో సుమారు నాలుగేళ్ల దాకా వంతెన నిర్మాణ పనులను ప్రారంభించలేదు. సంబంధిత అధికారులు మారోసారి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి 2020 మార్చి 20న వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం చూట్టారు. సుమారు నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించిన నేటికీ కూడా వంతెన నిర్మాణం పిల్లర్ల దశకే పరిమితమైంది.

అధికారులు ఏమంటున్నారంటే..

ఈ విషయమై సంబంధిత అధికారులు వివరణ అడగగా.. మండలంలోని గండగలపాడు నుండి వయా స్నానాల లక్ష్మీపురం మీదుగా కేజీ సిరిపురం వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 26.50 కోట్ల నిధులను మంజూరు చేయడంతో ఇప్పటికే కేజీ సిరిపురం గ్రామం వైపు నుండి అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. కాగా గండగలపాడు నుంచి లక్ష్మీపురం మీదుగా ఉన్న హైలెవల్ వంతెనపై రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

శాశ్వతంగా నిలిపినట్టేనా..?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన ముగుస్తాయని భావించిన ప్రజల్లో అంతర్మాథనం నెలకొంది. డిప్యూటీ సీఎం స్వగ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.3.20 కోట్లు, అలాగే స్నానాపుఘట్టాల కోసం సుమారు రూ. 60 లక్షల వరకు నిధులు మంజూరుచేశారు. దీంతో సంబంధిత శాఖ అధికారులు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే కల్యాణ మండపం, అభిషేక మండపం, కల్యాణ వేదిక, మరుగుదొడ్ల పనులు నిర్మాణాలను ప్రారంభించారు. అయితే వైరా నది మీద నిర్మించనున్న హైలెవల్ వంతెనకు అనుసంధానంగా వేసే అప్రోచ్ రోడ్డు ఆలయ స్థలంలోకి వస్తుందని దీంతో ఆలయ పనులకు ఆటంకాలు కలుగతాయనే ఉద్దేశ్యంతో వంతెన నిర్మాణ పనులు పూర్తిగా ఆపేసి ప్రత్యామ్నాయ మార్గాలు చేస్తున్నట్లు ముమ్మరంగా ప్రచారం జరుగుతుంది. దీంతో వంతెన నిర్మాణం ముందుకు సాగుతుందా లేదా అని తెలియని స్థితిలో ఇరు గ్రామాల ప్రజలు ఉన్నారు. శాశ్వతంగా ఆగిందనే ప్రచారంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

సీఎంను విమర్శిస్తే సహించేది లేదు

- ఎమ్మెల్యే రాగమయి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదని, సీఎంను విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి చూసి ఓర్వలేక మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. కాంగ్రెస్ సత్తుపల్లి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కోస్గిసభలో సీఎంపై కేటీఆర్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలే కాకుండా.. హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ దోమా ఆనంద్, చల్లగుళ్ల నర్సింహారావు, ఎండి కమల్‌పాషా, తోట సుజలరాణి, కంటే నాగలక్ష్మి, దూదిపాలరాంబాబు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, నాగుల్ మీరా, కృష్ణయ్య, సారథి, ప్రసాద్ పాల్గొన్నారు.

చీరలు పంపిణీ..

పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరం వార్షికోత్సవం సందర్భంగా ఎన్‌సీసీ అధ్యక్షుడు అలవాల కరుణాకర్ ఆధ్వర్యంలో మహిళలకు ఎమ్మెల్యే రాగమయి చీరలు పంపిణీ చేశారు.

ఇసుక కూపన్లకు దరఖాస్తు చేసుకోండి


మాట్లాడుతున్న సీఐ మురళి

ముదిగొండ: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుక కోసం బ్యాంకులో ఆన్‌లైన్ డీడీ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ముదిగొండ సీఐ ఓ.మురళి, తహసీల్దార్ సునిత ఎల్జిబెత్ సూచించారు. ముదిగొండ మండలపరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని పెద్దమండవ, గందసిరి గ్రామాల రాజకీయ నాయకులతో, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డీడీల కోసం రూ.1,500 చెల్లించి దరఖాస్తు చేసుకుని ఇసుక తరలించాలన్నారు. ఇసుక తరలించే ట్రాక్టర్లకు జీపీఎస్‌తో పాటు ట్రక్కు నంబర్లు ఉండాలని అన్నారు. ఎట్టి పరిస్థితిలో ఇసుక అక్రమ రవాణా చేయొద్దని, అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. డీటీ ఉసికల ఉపేందర్, ఆర్ఐ ప్రసన్నకుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

సహాయ ఉపకరణాల శిబిరం విజయవంతం


పర్యవేక్షిస్తున్న సంక్షేమ అధికారి రామ్‌గోపాల్‌రెడ్డి

సత్తుపల్లిటౌన్: అలిమ్‌కో ఆధ్వర్యాన ఏడీఐపీ పథకంలో భాగంగా శారీరక దివ్యాంగులు, వృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక కోసం సత్తుపల్లిలో మంగళవారం నిర్వహించిన శిబిరం విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిల నిర్వహించిన శిబిరానికి 250 మంది దివ్యాంగులు, వృద్ధులు హాజరయ్యారు. జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించి పర్యవేక్షించారు. అర్హులైన 140 మంది దివ్యాంగులకు రూ.48 లక్షల విలువైన సహాయ ఉపకరణాలు, రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకం కింద 45 మంది వృద్ధులకు రూ.7 లక్షలు విలువైన సహాయ ఉపకరణాల కోసం ఎంపికైనట్లు ఐసీడీఎస్‌పీడీ రామ్‌గోల్‌పాల్‌రెడ్డి తెలిపారు. శిబిరాన్ని హాజరైన వారికి అల్పాహారం అందించారు. ఏసీడీపీఓ మెహరున్నీసా, సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, గంగాజలం, రజని, రమాదేవి, సుజాత, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ ప్రసాద్, మెప్మా సీఓలు ప్రసాద్, నరేష్, అలింకో, ఉద్యోగులు ప్రసన్నకుమార్, పట్నాకర్, రాజ్‌గోపాల్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఎన్నిక

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి బస్టాండ్ బంజరు రోడ్ అడ్డా ఆటో యూనియన్‌ను మంగళవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షుడిగా అంబోజు శ్రీనివాసరావు, సెక్రటరీగా ఎస్.రవి, ఉపాధ్యక్షుడిగా షేక్ గుష్మావలి, జాయింట్ సెక్రటరీగా అబ్రహం, గౌరవ అధ్యక్షుడిగా బాజీలను ఎన్నుకున్నారు.

క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

తల్లాడ: అక్షర నిర్మాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈ నెల 10న నిర్వహించిన రాష్ట్ర స్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీల్లో బాలభారతి విద్యాలయం విద్యార్థులు ఎస్.లక్ష్మీ శ్రీజ, సూదా అవినాశ్, సుంకర పూజిత ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంగళవారం ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, కేఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, ఇన్‌చార్జ్ వై.శశాంక్ అభినందించారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ముదిగొండ: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తెలుగు, హిందీ, ఆంగ్ల ఉపాధ్యాయులకు ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐఎఫ్‌సీఎస్, ఎల్ఎంఎస్‌ల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. సీఎంఓ రాజశేఖర్, ఎంఈఓ రమణయ్యలు పాల్గొన్నారు.

లక్ష్య సాధనలో క్రమశిక్షణ అవసరం

కొణిజర్ల: విద్యార్థుల లక్ష్యసాధనలో క్రమశిక్షణ అవసరమని హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదూరి ఆనందం, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఆదూరి మణి అన్నారు. మండలంలోని పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో మంగళవారం బాలల హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలలు తమ హక్కులపై అవగాహన ఉండాలన్నారు. బాల్య వివాహాలు, మైనర్‌ల అక్రమరవాణా, తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.


పరామర్శ..


నివాళులర్పిస్తున్న సండ్ర వెంకటవీరయ్య

కల్లూరు: కల్లూరులో బాధిత కుటుంబాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ లక్కినేని రఘు ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకోగా ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంబేడ్కర్ నగర్‌కు చెందిన పంచాయతీ కార్యదర్శి జినుగు సీతారాములు ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, రామకృష్ణ, కమ్మి, మేకల కృష్ణ, శ్రీనివాసరావు, నారాయణరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన సీపీఎం నాయకురాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఏడునూతల సీతమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని సీపీఎం నాయకులు మంగళవారం పరామర్శించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, కోటేశ్వరరావు, సునీత, మాదినేని వీరభద్రం, తమ్మారపు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వేంసూరు: నోష్ ల్యాబ్ అధినేత బీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఎర్రగుంటపాడులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు ఉమా మహేశ్వరరావు, మల్లికార్జున్, నవీన్ కుమార్, రాజశేఖర్, సాయిబాబా, రవీంద్ర, వివేకులు ఉన్నారు.

వాలీబాల్ క్లబ్ అధ్యక్షుడిగా కృష్ణ

తల్లాడ: తల్లాడ వాలీబాల్ క్లబ్ అధ్యక్షుడిగా మల్లవరం గ్రామానికి చెందిన దారావత్ కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండలకేంద్రంలోని నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర వాలీబాల్ ప్లేయర్ నరాల గోపాల్‌రెడ్డి, క్లబ్ వ్యవస్థాపకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎం.రవిని ఎన్నుకుని అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు. కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసూఫ్, రవి, బాలాజీ, రాంబాబు, సంపత్, వినోద్, రోబో, రామరావు ఉన్నారు.

వైరాలో మిర్చి కొనుగోళ్లు చేపట్టాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైరా: వైరా వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లకు ప్రత్యేక యార్డ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఆర్.లక్ష్మణుడుకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు జేడీ మాట్లాడుతూ.. వైరాలో మిర్చి కొనుగోళ్ల కోసం కమీషన్ ఏజెంట్లు, కోల్డ్ స్టోరేజీ యజమానులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, అశోక్, శ్రీనుపాల్గొన్నారు.

క్వింటాకు రూ.25 వేలు చెల్లించాలి..

మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే సంయుక్తంగా క్వింటాకు రూ.25 వేలతో కొనుగోళ్లు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు మద్దతు ధర దక్కేలా చూడాలనే డిమాండ్‌తో వైరా సుందరయ్యనగర్‌లో మంగళవారం నిరసన తెలిపారు. నాయకులు శ్రీనివాసరావు, బొంతు సమత, మాదినేని రజిని, నరసింహాచారి, వెంకటేశ్వరరావు, భోగేశ్వరరావు, మధు, కృష్ణ, చలపతిరావు, నాగేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వారబందీ ఎత్తివేయాలి

బోనకల్: బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కు వారబంధీ విధానాన్ని ఎత్తివేసి నిరంతరాయంగా నీటి సరఫరా చేసి ఎండిపోతున్న మొక్కజొన్న పంటను కాపాడాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు డిమాండ్ చేశాడు. పార్టీ స్థానిక కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంట కంకి దశలో ఉందని, ఈ దశలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. దొండపాటి నాగేశ్వరరావు, సురేష్, ఏసుపోగు బాబు ఉన్నారు.

వితరణ

కారేపల్లి: మండల పరిధిలోని వెంకిట్యాతండా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో ఇటీవల భూక్యా విజయ గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబానికి గ్రామ యువకులు 50 కేజీల బియ్యాన్ని మంగళవారం వితరణగా అందజేశారు. గుగులోతు భగవాన్‌లాల్, బాణోతు బాలునాయక్, బాబులాల్, భాస్కర్, శోభన్, జగన్ నాయక్, కృష్ణ, ప్రేమ్‌కుమార్, రవికుమార్, మోహన్, చంటి, ఇంద్రజిత్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళాలు

కారేపల్లి: కారేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి భక్తుల నుంచి విరాళాలు విరివిరిగా వస్తున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి, వేములూరి కోటాచారి మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఏపీలోని ఒంగోలుకు చెందిన హెచ్ఎం పూసపాటి వెంకటరమణకుమార్ కల్యాణి దంపతులు రూ.10 వేలు, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పిట్టల సైదులు–యశోద దంపతులు రూ.10 వేలు, కారేపల్లికి చెందిన అనంతోజు లక్ష్మణాచారి లక్ష్మి దంపతులు, తిరుమలాచార్యులు–శైలజ దంపతులు, గేట్‌పోలంపల్లి గ్రామానికి చెందిన మద్దోజు అశోకాచార్యులు రూ.25 వేలను కమిటీకి అందజేశారు. పోలోజు రామాచారి, అద్దంకి వీరభద్రాచారి, వాసుదేవాచారి, తిరుమలాచారి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు అవార్డు


అవార్డు అందుకుంటున్న కళాశాల బృందం

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కొత్తూరులో గల మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలకు సిస్కో నెట్ వర్కింగ్ అకాడమి, టాస్క్ సంయుక్తంగా 2025కు బెస్ట్ పెర్ఫామెన్స్ అవార్డు వచ్చినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. అదే విధంగా సీఎస్సీ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న మేడా వెంకటేశ్వరరావుకు బెస్ట్ ఇన్‌స్ట్రక్టర్ అవార్డు వచ్చిందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, డీన్ ఇంజనీరింగ్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ప్లేస్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ రాఘవరాజు, అధ్యాపకులను కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు అభినందించారు.

కోళ్లఫారాల తనిఖీ..


ఫారాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శేషగిరిరావు

ఏన్కూరు: ప్రజలు కొన్ని రోజులు చికెన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సీహెచ్.శేషగిరిరావు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లోని కోళ్లఫారాలను మంగళవారం తనిఖీ చేశారు. బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తున్న తరుణంలో కోళ్లఫారాల యాజమానులు జాగ్రత్త తీసు కోవాలన్నారు. ఆర్ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బోనకల్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలకేంద్రంలోని ఆర్వోబీ బ్రిడ్జిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్‌కు చెందిన గుగులోతు వసంతరావు బైక్‌పై వెళ్తుండగా బోనకల్ వైపు వస్తున్న కారు ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వసంతరావుకు తీవ్రగాయాలవ్వగా 108లో ఆస్పత్రికి తరలించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపడుతున్నందున బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12 వరకు వేంసూరురోడ్, ఎన్టీఆర్‌నగర్, కృషి బైపాస్‌రోడ్, కొత్తూరు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శరత్‌బాబు తెలిపారు.

పంటల వివరాలు వెల్లడి..

ముదిగొండ: ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు ముదిగొండ గ్రామ స్వరూపం, పంటల సాగు వివరాలు చిత్రాల రూపంలో వేసి రైతులకు వివరించారు. గ్రామంలో రైతులు ఏఏపంటలు సాగుచేస్తున్నారో పంటల వివరాలను రైతులకు తెలియజేశారు. అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్, హెచ్ఎం కంభంపాటి శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.


నమూనాతో వివరిస్తున్న విద్యార్థులు

వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ..

శ్రీవారి కల్యాణం


మంగళసూత్రాన్ని చూపిస్తున్న అర్చకులు

మధిర: మధిర పట్టణంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈనెల 7 నుంచి స్వామి వారి 18 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా స్వామివారికి ఎదుర్కోలు ఉత్సవం కల్యాణ మహోత్సవం కార్యక్రమాలను అర్చకుల వేదమంత్రాల మధ్య కమనీయంగా జరిగింది. మంగళవారం శ్రీవారిని వైకుంఠనాథునిగా అలంకరించి శ్రీ గోవింద పట్టాభిషేకం చేసి గరుడ వాహనంపై పురప్పట్టు సేవ నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వేముల తిరుపతిరావు, కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ వేడుకలు


బోనాలతో నృత్యం చేసుకుంటూ వస్తున్న మహిళలు

కారేపల్లి: మండల పరిధిలోని కొత్తతండా గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల నడుమ శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు బోనాలను నెత్తినపెట్టుకొని సాంస్కృతిక నృత్యాలు చేసుకుంటూ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధరావత్ మంగీలాల్, శ్రీనివాసరావు, తోటకూరి పిచ్చయ్య, సత్యనారాయణ, ఐలయ్య, దేవ్లానాయక్, వెంకటప్పారావు, పాండ్యానాయక్, అచ్చమ్మ, చాగంటి కోటయ్య, మండెపూడి కోటి, అడప పుల్లారావు, బాలాజీ, శంకర్, బాదావత్ రాందాస్, తేజావత్ సంతు ఉన్నారు.

వైభవంగా ఇరుముడి

ముదిగొండ: ముదిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీ తిరుపతమ్మ, గోపయ్యస్వాముల మాలాధారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు కొల్లపల్లి కాంతారావు, కొదుమూరి ఉపేందర్, నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో ఇరుముడితో పెనుగంచిప్రోలు సన్నిధానానికి తరలివెళ్లారు.

కారేపల్లి: మండల పరిధిలోని భీక్యాతండా గ్రామంలోని శ్రీ తిరుపతమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో తిరుపతమ్మతల్లి మాలాధారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభబండ్లతో తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో గోపయ్య సమేత తిరుపతమ్మతల్లి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఏర్పాట్లను ధర్మకర్త కృష్ణ అరీఫా దంపతులు పర్యవేక్షించారు.


ముదిగొండ: ఇరుముడులతో మాలధారులు


కారేపల్లిలో..

ద్వి దశాబ్ది ఉత్సవం


పూజలు నిర్వహిస్తున్న భక్తులు


బోనకల్: మండలంలోని రాపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కోదండరామస్వామి ఆలయ ద్విదశాబ్ది ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్ఠ జరిగి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆలయంలో పాండురంగ శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జితేందర్‌రెడ్డి, కమిటీ చైర్మన్ మందడపు చంద్రశేఖర్‌రావు, ఏనుగు గాంధీ పాల్గొన్నారు.

అన్నదానం..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట భక్తాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన పసుపుల వేణుగోపాల్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సత్యనారాయణ, యోగనాథ్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల కృష్ణయ్య, కొప్పుల రజిని, పురుషోత్తం, బొంతు నారయ్య, భక్తబృందం పాల్గొన్నారు.


భోజనం వడ్డిస్తున్న దాతలు

గోపయ్య తిరుపతమ్మ కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని శివారు రెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వారి ఆలయంలో కల్యాణాన్ని అర్చకులు కొత్తూరి రాజేశ్వరశాస్త్రి, రామారావులు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.